


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 2001:2015 Certified
aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్: 0891-2844000
July 16 - 22, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 2 | సంచిక : 75 | పేజీలు : 6





## డాక్‌యార్డ్‌ను సందర్శించిన ఏయూ బృందం

### ఇటీవల ఏయూతో జరిగిన ఎంఓయూలో భాగంగా పరిశీలన
### త్వరలో ఏయూ, అనుబంధ కళాశాలల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్యులు, విద్యార్థుల బృందం నేవల్ డాక్‌యార్డును సందర్శించింది. భారత ప్రభుత్వ రక్షణ రంగ విభాగాలలో ఒకటైన నేవల్ డాక్‌యార్డ్‌తో ఏయూ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు కల్పించేయ విధంగా ఇటీవల ఏయూ, డాక్‌యార్డు మధ్య ఎంఓయూలు కుదిరాయి. ఏయూలో ఇంజనీరింగ్ విద్యార్థులకు రక్షణ రంగ నిర్మాణాల్లో ప్రత్యక్షంగా ఇంటర్న్‌షిప్ కల్పించే దిశగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. దీనిలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు నేతృత్వంలో విభాగాధిపతులు, ఆచార్యులతో పాటు 83 మంది విద్యార్థులతో కూడిన ప్రత్యేక బృందం నేవల్ డాక్‌యార్డ్‌ను సందర్శించింది. ముందుగా అక్కడి ఉన్నతాధికారులు ఆచార్యులు, విద్యార్థులకు నేవల్ డాక్ట్‌యార్డ్‌లో నిర్మాణాలు జరుగుతున్న తీరు, ఉద్యోగుల విధులు, పనితీరుపై అవగాహన కల్పించారు. అనంతరం నేవల్ డాక్‌యార్డ్ అధికారుల బృందం నేతృత్వంలో వివిధ విభాగాలను ఆచార్యులు, విద్యార్థులు ప్రత్యక్షంగా సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు వారి వారి కోర్సుల నైపుణ్యంలో భాగంగా ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందని, దేశ రక్షణ రంగానికి నూతన ఆవిష్కరణలు దిశగా యువత ఆలోచనలకు పదునుపెట్టడానికి ఈ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం మంచి వేదికగాద నిలుస్తుందని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు అన్నారు. ఏయూ, నావికాదళం భాగస్వామ్య కార్యక్రమాల్లో ఈ ఎంఓయూ ఒక మైలు రాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ రంగానికి సేవలు అందించే అవకాశం రావడం చాలా ప్రతిష్టాత్మకమన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుంటూ కొత్త ఆవిష్కరణలతో పాటు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఏయూ అనుబంధ తరువాయి 2 లో

## మేకపాటి గౌతంరెడ్డి ఇంటర్నేషనల్ ధ్యాన కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభం

### నిర్మాణానికి హనీ గ్రూప్‌తో ఎంఓయూ




**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహా బోధి సొసైటీ, మేకపాటి గౌతం రెడ్డి ఇంటర్నేషనల్ ధ్యాన, జ్ఞాన కేంద్రం (ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్ అండ్ ధమ్మ) నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో నిర్మాణానికి సంబంధించి హనీ గ్రూప్ సంస్థతో అవగాహన ఒప్పందం ఇటీవల జరిగింది. ఒప్పంద పత్రాలపై మహాబోధి సొసైటీ తరపున ఆర్.విజయ్ కుమార్, హనీగ్రూప్ మేనేజింగ్ పార్ట్‌నర్ ఎం.ఓబుల్ రెడ్డిలు సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఆంత్రపాలజీ విభాగ ఆచార్యులు పి.డి. సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లాంఛనంగా భవన నిర్మానం, ఆధునీకరణ పనులను ప్రారంభించారు. మహాబోధి సొసైటీ సూచించిన విధంగా నిర్మాణం పూర్తిచేసి ఏయూకు అంధజేస్తారు. భవన నిర్మాణానికి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన రెడ్డి రూ 1.4 కోట్లు విరాళంగా అందిస్తున్నారు. అదే విధంగా ఈ కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అదనంగా మరొక రూ. 60 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దాదాపు రూ.2 కోట్లుతో మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆర్థిక సహాయంతో ఈ కేంద్రం నిర్మాణం పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం అందిస్తున్న సహకారం, మేకపాటి రాజమోహన రెడ్డి సౌజన్యంతో విశాఖ ప్రజలకు ఉపయుక్తంగా మహాబోధి సొసైటీ ఆధ్వర్యంలో ఈ ధ్యాన, జ్ఞాన క్షేత్రం సేవలు అందించనుంది. భవిష్యత్తులో బోధన, పరిశోధన, ధ్యాన కేంద్రంగా తరువాయి 2 లో

## ఏయూతో ఎంవీఆర్ డిగ్రీ కళాశాల ఎంఓయూ

### డిప్లమా, పీజీ డిప్లమా ఇన్ యోగా కోర్సుల నిర్వహణ




**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో గాజువాకకు చెందిన ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావులు సంతకాలు చేశారు. ఈ అవగాహన ఒప్పందలో భాగంగా డిప్లమా ఇన్ యోగా, పీజీ డిప్లమా ఇన్ యోగా కోర్సులను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం యోగా ప్రపంచ దేశాలకు సైతం చేరువ అయిందన్నారు. భవిష్యత్ తరాలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంవీఆర్ కళాశాల కోర్సుల నిర్వహణకు ముందుకు రావడం పట్ల అభినందించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సులను ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు,యోగా విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు, ఎంవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఏయూ అలుమ్ని అసోషియేషన్‌కు నూతన కార్యవర్గం

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం అలుమ్ని అసోసియేషన్ (ఏఏఏ) నూతన కార్యవర్గం ఎన్నికయ్యింది. ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ఏఏఏ కార్యాలయంలో జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటి సమావేశంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ అలుమ్ని అసోసియేషన్‌కు ఫౌండర్ చైర్మన్‌గా జీఎంఆర్ గ్రూప్ అధినేత డాక్టర్ జి.ఎం.రావు, చీఫ్ పెట్రన్‌గా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, చైర్మన్‌గా కార్పోరేట్ ఇండిపెండెంట్ డైరెక్టర్, డాక్టర్ ఇ.శంకరరావు, వైఎస్ చైర్మన్లుగా కుమార్‌రాజా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఎండీ డాక్టర్ కె. కుమార్ రాజా, మాప్ ఎవెన్యూ ఎండీ, ఎ.మన్మోమోహన్, జాయంట్ సెక్రటరీగా షార్కు అండ్ అసోసియేట్స్ పాట్నర్ ఏ. చంద్రశేఖర్, పెట్రన్‌గా ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, కోశాధికారిగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, సభ్యులుగా బి. కృష్ణమూర్తి, బి.వి.ఎన్. రావు, డాక్టర్ ఎస్.కె.ఈ. అప్పారావు నియమితులయ్యారు. ఆనంతరం ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులు వ్యవస్థాపక చైర్మన్, జి.ఎం. రావు, చీఫ్ పెట్రన్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి..జి.డి. ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. అలుమ్ని అసోసియేషన్ అభివృద్ధి చేయడానికి అసరమైన కార్యచరణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. విద్యార్థులకు మెరుగైన ఉపాధి కల్పించడం, వర్శిటిలో స్టార్టప్‌లు, కెపాసిటి బిల్డింగ్, శిక్షణ కల్పించడం , కేరియర్ నెట్ వర్కు , ఎకానమీ, టెక్నాలజీ, వెల్‌నెస్‌కు సంబంధించిన నాణ్యమైన సదస్సులు నిర్వహించడం, పూర్వ విద్యార్థుల సంఖ్యను ను పెంచడం, సామాజిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనడం, ప్రతి ఏడాది డిసెంబర్‌లో వార్షిక దినోత్సవం నిర్వహణపై చర్చించారు. గత మూడు నెలల్లో పూర్వ విద్యార్థులు 900 పైగా మెంబర్లుగా అసోసియేషన్‌లో చేరినట్లు వెల్లడించారు. జీవితకాల సభ్యత్వాల ప్రయోజనాలను వివరించారు. ఆర్థిక వ్యవస్థ , సాంకేతికత, ఆరోగ్యంపై ప్రభావంతమైన సెమినార్‌లు, వర్కు షాప్ నిర్వహించడం, సభ్యత్వాన్ని బలోపేతం చేసి కెనక్టివిటీని పెంచుకునే విధంగా ప్రత్యేక ప్రణాళికను రూపోందించడం గురించి వివరించారు. జీవితకాల సభ్యత్వం కోసం వెయ్యి రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. పూర్వ విద్యార్థుల సంఖ్యను పెంచడానికి మెంబర్లు గా డిజిటల్ వాలంటీర్లు అవసరం ఉంటుందని కమిటిలో అభిప్రాయపడింది. డిజిటల్ వాలంటీర్లు ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్‌షాఫ్, ఇన్‌స్టాగ్రాం వంటి సోషల్ మీడియాలో బ్రాండ్ ఇమేజ్ ను మెరుగుపర్చేందుకు ఉపయోగకరంగా ఉంటుందని కమిటీ భావించింది. ఎంపిక చేసిన వాలంటీర్లు ఏయూ అలుమ్ని అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటి నుంచి ఐటి సంస్థలు నుంచి మార్గదర్శకం పొందాలని నిర్ణయించారు.

# డిజిటల్ ఇండియా మ్యాప్‌పై చర్చ



ఏయూ న్యూస్, జూలై : ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ కార్యాలయంలో డిజిటల్ ఇండియా మ్యాప్‌పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఏయూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ డిజిటల్ ఇండియా ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో పాటు ఆచరణాత్మక పరిజ్ఞానం, విద్యాకోర్సులు గురించి వివరించారు. అలాగే డిజిటల్ ఇండియా మ్యాప్ గురించి వివరించారు. ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య శశిభూషణరావు, ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఇంగ్లీషు విభాగం హెడ్ డాక్టర్ ఎన్. సాలమన్ బెన్ని తదితరులుపాల్గొన్నారు.

# వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికి అభినందనలు



ఏయూ న్యూస్, జూలై : ఆంధ్రవిశ్వ విద్యాలయం ఐఎఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ, ఫ్యాకల్టిలు సంయుక్తంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అభివృద్ధి పథంలో నడిపిస్తూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు క్యాంపస్‌లో అందంగా తీర్చిదిద్దిన ఘనత వీసీ ప్రసాదరెడ్డికే దక్కుతుందంటూ వారు వీసీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డి. నాగరాజకుమారి, డాక్టర్ సోని, డాక్టర్ పుష్ప, డాక్టర్ తిరుమలాంభ, డాక్టర్ విద్య, డాక్టర్ ప్రశన్న, డాక్టర్ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

# ఏయూ న్యాయ కళాశాలలో సదస్సు







ఏయూ న్యూస్, జూలై : ఇమిగ్రేషన్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ న్యాయవాది కె.శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ న్యాయ కళాశాలలో విద్యార్థులకు ఇమిగ్రేషన్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇతర దేశాలకు వెళ్లే సమయంలో వీసా నిబంధనలు, నియమాలపై అవగాహన ఉండాలన్నారు. విద్యార్థిగా, సందర్శకునిగా, ఉద్యోగిగా విదేశాలకు వెళ్లే సమయంలో నియమాలు వేర్వేరుగా ఉంటాయనే విషయాన్ని వివరించారు. చట్టాల ఉల్లంఘిస్తే ఎదురయ్యే సమస్యలు తెలియజేశారు. వీసా మంజూరు నిర్ణీత కాలానికి, ప్రాంతానికి మాత్రమే వర్తిస్తుందన్నారు. దేశాధి నేత లుగా న్యాయవాదులు పనిచేసారని, ఏయూ విద్యార్థులు జ్ఞానంతో వృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయ లక్ష్మి, న్యాయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మేకపాటి గౌతంరెడ్డి ఇంటర్నేషనల్
# ధ్యాన కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభం



▸▸ మొదటి పేజీ తరువాయి

దీనిని తీర్చిదిద్దుతామని మహాబోధి సొసైటీ ప్రతినిధి విజయ్ కుమార్ తెలిపారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఆధ్యాత్మిక చింతన, మానసిక ప్రశాంతత, సమాజంలో శాంతిని పంచే కేంద్రంగా దీనిని నిలుపుతామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసెంబ్లీ హాల్ వెనుక ఈ ధ్యాన కేంద్రం నిర్మించనున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి సేవలను అందుబాటులోకి తేనున్నారు.

# డాక్‌యార్డ్‌ను సందర్శించిన ఏయూ బృందం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు సైతం వర్తింప చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో విభాగాధిపతులు, అనుబంధ కళాశాలలు అనిట్స్, డాక్టర్ ఎల్.బుల్లయ్య కళాశాల, గాయత్రీ విద్యాపరిషత్, వెల్ఫేర్ ఇంజనీరింగ్ కళాశాల, ఏయూ మహిళా ఇంజనీరంగ్ కళాశాల, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# 'ఫైనాన్స్‌లో కెరీర్ అవకాశాలు'



ఏయూ న్యూస్, జూలై : డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, ఆంధ్రా యూనివర్శిటీ, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా 'ఫైనాన్స్‌లో కెరీర్ అవకాశాలు' అనే అంశంపై పీటర్ డెక్కర్ సెమినార్ హాల్‌లో అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. నరసింహారావు, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ జాలాది రవి స్వాగతోపన్యాసం చేయగా, రిసోర్స్ పర్సన్‌గా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా సభ్యుడు ఎన్.శ్రీనివాస్ పాల్గొని ఎంబీఏ ఫైనాన్స్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ స్టడీస్, ఎంకాం విద్యార్థులకు ప్రజెంటేషన్ ఇచ్చారు. విద్యార్థులు మనం చదువుతున్న కోర్సులతో పాటు సిఎంఎ, సిఎంఎస్ వంటి కోర్సులతో పాటు సిఎంఎ, సిఎంఎస్ వంటి కోర్సులను నేర్చుకుని ఎంఎస్ ఎక్సెల్, ట్యాలీ, అకౌంటింగ్ వంటి డ్యూయల్ డిగ్రీ కోర్సులు చేస్తూ ప్లేస్‌మెంట్‌లకు సిద్ధం కావాలని ఎన్ శ్రీనివా తెలియజేశారు. ఎస్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ డా.బి.సుబ్బయ్య, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# వీసీకి సిరిధాన్యాల చిత్రపటం బహూకరణ




**ఏయూ న్యూస్, జూలై :** నగరానికి చెందిన చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ సిరిధాన్యాలను ఉపయోగించి తీర్చిదిద్దిన చిత్రపటాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి బహూకరించారు. వీసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ఈ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సిరిధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని, ప్రజల్లో దీనిపై విస్తృత అవగాహన కల్పించే విధంగా సిరిధాన్యాలతో ప్రముఖుల చిత్రపటాలను తయారు చేయడం జరుగుతోందన్నారు. ఈ చిత్రపటం తయారు చేయడానికి రాగులు, కొర్రలు, అరికలు, ఊదలు, నల్లసామలు, గంట్లు ఉపయోగించడం జరిగిందని విజయ్ కుమార్ తెలిపారు. సమాజానానికి మంచి సందేశాన్ని అందించే విధంగా సిరిధాన్యాలను ఉపయోగించి చిత్రపటాలను తయారుచేస్తున్న విజయకుమార్‌ను ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాల వినియోగంతో మంచి ఆరోగ్యం సాకారమవుతుందన్నారు. వీటి వినియోగంపై ప్రజల్లో చైతనం వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషిచేయాల్సిన అవసరముందన్నారు.

## వీసీ తో సమావేశమైన పూర్వవిద్యార్థి



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రా యూనివర్సిటిని పూర్వ విద్యార్థి, శాన్ ఫ్రాన్సిస్‌కో చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ సత్యవరపు రమణ ఆంధ్రా యూనివర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధిని స్వయంగా చూసిన వైస్ ఛాన్సలర్ ప్రసాద రెడ్డిని ప్రశంసించారు. యూనివర్శిటీలో విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటు, వివిధ నైపుణ్య శిక్షణలు అందించడం, పూర్వ విద్యార్థుల సహకారంతో భవనాలు నిర్మించడం అభినందనీయమన్నారు. అలాగే వర్సిటీలో రోడ్లను బాగా అభివృద్ధి చేయడం, శిథిలావస్థలో భవనాలు రాళ్లు రప్పలు తుప్పలుతో ఉన్న స్థలాన్ని అభివృద్ధి చేసి క్రీడా మైదానంగా తీర్చిదిద్దడం హర్షణీయమన్నారు. వర్సిటీలో మంచి అభివృద్ధి జరుగుతోందన్నారు.

## సెక్యూరిటీ రూమ్ ప్రారంభం

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థినులకు ఏర్పాటు చేసి విద్య తరంగిణి హాస్టల్‌లో నూతనంగా సెక్యూరిటీ రూమ్‌ని ఏర్పాటు చేసారు. ఇటీవల ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల హాస్టల్ వద్ద భద్రతను పెంచే విధంగా, సెక్యూరిటీ సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ వినుత, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, అసిస్టెంట్ ఇంజనీర్ రమణ తదితరులు పాల్గొన్నారు.



## మెటీరియల్స్ థర్మల్ ప్రాపర్టీస్‌పై వర్క్ షాప్




**ఏయూ న్యూస్, జూలై :** అడ్వాన్స్‌డ్ ఎనలిటికల్ లాబొరేట ఆంధ్రా యూనివర్సిటీలో నిర్వహించబడింది, ఇది వివిధ విభాగాల నుండి ఉత్సాహభరితంగా పాల్గొని అపారమైన ప్రశంసలు మరియు విజయాన్ని సాధించింది. బయోకెమిస్ట్రీ, పదార్థాల యొక్క విభిన్న అనువర్తనాలు మరియు వాటి ఉష్ణ ప్రవర్తనపై అంతర్దృష్టులను పొందేందుకు సేకరించబడ్డాయి. గౌరవనీయులైన వైస్ ఛాన్సలర్ నుండి నిరంతర ఆర్థిక మరియు మానవశక్తి సహకారంతో ఈ వర్క్‌షాప్ నిర్వహించబడింది. మెటీరియల్ సైన్స్ రంగంలో జ్ఞానాన్ని మరియు లోతైన అవగాహన మరియు ఆచరణాత్మక అనువర్తనాలను పెంపొందించడానికి ఈ సంఘటన ఒక ముఖ్యమైన వేదికగా నిరూపించబడింది. ప్రారంభోపన్యాసం సందర్భంగా, ప్రొఫెసర్. ఎం. రామకృష్ణ ఎన్. రావు, కో-ఆర్డినేటర్, ఎఎఎల్ ఆంధ్ర విశ్వవిద్యాలయం, మరియు ఈ వర్క్‌షాప్ కన్వీనర్, ఎఎఎల్‌లోని అన్ని కార్యకలాపాలను నిర్వహించడంలో మరియు విశ్వవిద్యాలయంలోని అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన గౌరవ వైస్ ఛాన్సలర్కు తన దృఢమైన మద్దతు కోసం ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు.థానేలోని హిటాచీ హైటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్లోని థర్మల్ అనాలిసిస్ విభాగం జనరల్ మేనేజర్, ఆహ్వానిత వక్త డాక్టర్ ప్రేమ్‌చంద్, ఎస్ జైన్, గురించి చాలా విలువైన అంతర్దృష్టులు మరియు ఉపన్యాసాలు అందించారు, ఈ ఈవెంటుకు అపారమైన విలువను జోడించారు, ఇది పాల్గొనేవారిపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. పాలిమర్లు, ఎలాస్టోమర్లు, థర్మోసెట్లు, లిక్విడ్ స్ఫటికాలు మరియు లిక్విడ్ క్రిస్టల్ నానోకంపొజిట్ల దశ పరివర్తన ఉష్ణోగ్రతలు, ఆహారం వంటి పదార్థాల ఉష్ణ లక్షణాలతో సహా వివిధ అంశాలు చర్చించబడ్డాయి. నిర్వాహకులు పాల్గొనే వారందరికీ మరియు సహకరించిన వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విజయవంతం చేయడంలో విశేష కృషి. వారి అంకితభావం మరియు విజ్ఞాన సాధనలో నిబద్ధత మరింత పురోగతికి వేదికను ఏర్పాటు చేసింది.

### పరిశోధన మరియు అభివృద్ధి

వర్క్‌షాప్ ఘనంగా ముగిసింది మరియు పాల్గొనే వారు తమ తమ రంగాలకు తమ అత్యుత్తమ సహకారం అందించాలనే సంకల్పంతో కొత్త ఉత్సాహంతో బయలు దేరారు. ఇటువంటి ఉత్సాహభరితమైన మరియు సహకార ప్రయత్నాలతో, పదార్థాల యొక్క ఉష్ణ లక్షణాలపై పరిశోధన యొక్క భవిష్యత్తు ఆశాజనకంగా కనిపిస్తుంది గౌరవ రెక్టార్ మరియు ముఖ్య అతిథి ప్రొఫెసర్ కె సమత గారు, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ వి కృష్ణ మోహన్ గారు, ఎయు కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాసరావు గారు (ప్రారంభ సభకు క్రిఫ్ గెస్ట్), ప్రొఫెసర్ కె బసవయ్య గారు, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆర్ అండ్ డి డిపార్ట్ మెంట్ ప్రొఫెసర్ ఎస్ హేషాద్స రావు, డిపార్ట్ మెంట్ ప్రొ. సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన పరిశోధకులు, రీసెర్చ్ స్కాలర్లు హాజరయ్యారు.

## మణిపూర్ బాధితులను ఆదుకోవాలి




**ఏయూన్యూస్,జూలై;** ఆంధ్రాయూనివర్శిటి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంశ్య విగ్రహం వద్ద ఏయూ ఎస్సీ,ఎస్టీ, బిసి.సి ఉద్యోగులు మణిపూర్ బాదితులను ఆదుకోవాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. దీనికి ముందు ఆచార్యులు, నాన్ టీచింగ్ స్టాఫ్, పరిశోధకులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గత ఎనభై రోజులుగా మణిపూర్ లో జరుగుతున్న సంఘటనలు పై ఎస్సి,ఎస్టీ, బిసి సి టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఆచార్య పి. అర్జున్ ఆవేధన వ్యక్తం చేసారు. మహిళలపై జరుగుతున్న హింసను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జర్రా అప్పారావు, ఆచార్య నాగేశ్వరరావు, ఆచార్య అరుణ్, ఆచార్య సుబ్బారావు, ఆచార్య రమేష్, ఆచార్య సుధాకర్, సింహాద్రి సత్యనారాయణ, మధుబాబు,వెంకట్, రాజ్‌కుమార్, బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

ఏయూ లుక్స్ తెలుగు వార పత్రిక
July 16-22, 2023, AU Looks

# పదవీ విరమణ వయస్సు పెంపుపై ఆచార్యుల హర్షం



**ఏయూ న్యూస్, జూలై :** రాష్ట్రంలో యూనివర్సిటీకి పదవీ విరమణ వయస్సు పెంచుతూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ఉన్నత విద్యాశాఖ అధికారులకు అభినందనలు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు ఆచార్య జె.రవి తెలిపారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల రాష్ట్ర పదవీ విరమణ వయస్సు 62 నుండి 65 సంవత్సరాల వరకు. ఈ నిర్ణయం కాంట్రాక్టు ప్రాతిపదికన తీసుకోలేదని, ఇది యూనివర్సిటీ టీచర్లందరికీ వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పదవీ విరమణ వయస్సును పెంచేందుకు ఈ చర్య తీసుకున్నందుకు ముఖ్యమంత్రికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రొఫెసర్ రవి తన కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్మెంట్ వయస్సును 65 ఏళ్లకు పెంచడం వల్ల పరిశోధనా సిబ్బందికి మరియు నిరుద్యోగులకు సానుకూల ప్రభావం ఉంటుందని, ఇది ఉద్యోగావకాశాలు మరియు పరిశోధన అవకాశాలకు మరిన్ని అవకాశాలను కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# మెరైన్ ఇంజినీరింగ్‌లో వర్కుషాప్ ప్రారంభం



**ఏయూన్యూస్, జూలై ;** కాంపుటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ అంశంపై రెండు వారాల వర్కుషాపును ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ప్రారంభించారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు ఇలాంటి వర్కుషాపులు అవసరమన్నారు. ఈ వర్కుషాపు ద్వారా విద్యార్థులు అనుభవాజ్ఞులైన ఆచార్యుల సందేశాలతో పాటు పరిశీలనాత్మక విజ్ఞానాన్ని ఒడిసిపట్టాలని సూచించారు. మెరైన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య వీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానాన్ని అందించడానికి ఈ వర్కుషాపు దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులకు విస్తృత అవగాహన మరియు కొత్త జ్ఞానం అందించే దిశగా విభాగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతన పరిజ్ఞానంతో పాటు నూతన ఆవిష్కరణలను విద్యార్థులకు పరిచయం చేస్తామన్నారు. ఈ వర్కుషాపు ప్రారంభ కార్యక్రమంలో మెరైన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ డాక్టర్ డీఎస్ ఆనంద్‌తో పాలు పలువురు ఆచార్యులు,

# ఎంబిఏ, ఎంసిఏ దరఖాస్తుకు 25 చివరి గడువు



**ఏయూన్యూస్, జూలై;** ఆంధ్రాయూనివర్శిటి అందిస్తున్న సెల్ఫ్ సపోర్ట్ లో ఎం.బి.ఎ ఎం.సి.ఎ ఫుల్‌టైం కోర్సులలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానించింది. ఆంధ్రాయూనివర్శిటి స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (సిబ్) ద్వారా ఈ కోర్సులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆంధ్రాయూనివర్శిటి 2023-24 సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ మేరకు ఏయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిసన్స్ ఆచార్య డి.ఎ. నాయుడు ఇటీవల ప్రకటన విడుదల చేశారు. ఏపిఐసెట్ 2023 అడ్మిషన్‌లో పేర్కొన్న విధంగానే ఎస్ఎస్‌సి లో సబ్జెక్టులలో గణితం, మూడేళ్ల వ్యవధిలో ఏదైనా డిగ్రీ ఉండాలన్నారు. 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత కలిగి ఉండాలని డైరెక్టర్ అడ్మిసన్స్ ఆచార్య నాయుడు తెలిపారు. రిజర్వు కేటగిరి అభ్యర్థులు 45 శాతం మార్కులు కల్గి ఉండాలన్నారు. ఎం.సి.ఏ ప్రవేశానికి ఫుల్‌టైం డిగ్రీ చేసేందుకు ఏపిఐసెట్ 2023 అడ్మిషన్ నిర్ధేసించిన విధంగానే అడ్మిషన్ ఉంటుందన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన డిగ్రీ కనీసం 50 శాతం మార్కులు అభ్యర్థులకు ఉండాలన్నారు. రిజర్వుకేటగిరి అభ్యర్థులకు ఇంటర్ స్థాయిలో, గ్రాడ్యుయేషన్ స్థాయిలో గణితంలో బిఎస్‌సి, బికాం, బిఎ ఉత్తీర్ణత నిబంధనలు ప్రకారం అదనపు బ్రిడ్జి కోర్సులతో కనీసం 50 శాతం మార్కులు ఉండాలన్నారు. రిజర్వుడు అభ్యర్థులు 45శాతం మార్కులతో ఉత్తీర్ణత సాదించి ఉండాలని సూచించారు. రిజర్వేషన్ రూల్ ప్రకారం అడ్మిసన్స్ కల్పించడం జరుగుతుందన్నారు. ఎంబిఎ మేనేజ్ మెంట్44 సీట్లు, ఎంబిఎ పైనాన్స్ మేనేజ్ మెంట్ సీట్లు 44, ఎంబిఏ 44, ఎంసిఎ 50 సీట్లు ఏయూ లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎంబిఎ కు రూ 1.50 లక్షలు ఏడాదికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంసిఎ రూ 1.25 లక్షలు అభ్యర్థులు చెల్లించాలని సూచించారు. దరఖాస్తు రిజిస్ట్రేన్ ఫీజు రెండు వేలు, కౌన్సిలింగ్ ఫీజు ఆరు వందలు అభ్యర్థులు చెల్లించాల్సిఉంటుందన్నారు. అభ్యర్థులు ఈనెల 25 వ తేదీ లోగా దరఖాస్తు నింపి అడ్మిషన్ కార్యాలయం అందించాలన్నారు. కౌన్సిలింగ్ జూలై 27 న ఉంటుందన్నారు. ఈ కోర్సులకు ఎటువంటి స్కాలర్‌షిప్‌లు, ఫీజురియంబర్స్‌మెంట్స్ ఉండవన్నారు. దరఖాస్తు దారులు ఎపిఐసెట్ 2023 ర్యాంక్ కార్డు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్, డిగ్రీ మార్కుల లిస్ట్, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికేట్, ఇంటర్ మార్కుల లిస్ట్, ఎస్ఎస్‌సి మార్కుల లిస్ట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రం జతచేయాల్సివుంటుందన్నారు. ఇతర వివరాలకు ఏయూ వెబ్ సైట్‌లో సందర్శించాలని సూచించారు.

# నానో పాలిమర్స్ కాంపోజిట్ మెటీరియల్ పుస్తక ఆవిష్కరణ



**ఏయూన్యూస్, జూలై ;** డెవలప్‌మెంట్ ఆఫ్ బయో బెస్ట్ నానో పాలిమర్స్ కాంపోజిట్ మెటీరియల్ పుస్తకాన్ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ ఆష్కరించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం మెరైన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య వీవీఎస్ ప్రసాద్, ఎం.వెంకటేష్, అభిషేక్ నల్లూరిలు సంయుక్తంగా ఈ పుస్తకాన్ని రాశారు. ఈ పుస్తకాన్ని లాంబెర్ట్ పబ్లిషర్స్ సంస్థ ప్రచురించింది. నానో టెక్నాలజీలో విద్యార్థులు మంచి విషయపరిజ్ఞానాన్ని ఈ పుస్తకం అందిస్తుందని రచయితలు వెల్లడించారు. ఈ సందర్భంగా పుస్తక రచయితలను ఏయూ రిజిస్ట్రార్ కృష్ణమోహన్ అభినందించారు.

# ఆచార్య పార్థసారథికి ఘన నివాళులు




**ఏయూన్యూస్, జూలై ;** ఆచార్య జి.పార్థసారథి 19వ వర్ధంతిని పురస్కరించు కొని ఏయూ ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నివాళల ర్పించారు. ఎకనామిక్స్ విభాగ ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు మరియు బోధనేతర సిబ్బంది ఈ సందర్భంగా విభాగ ఆవరణంలోని ఆచార్య పార్థసారధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ఆచార్య ఎస్.పుల్లారావు మాట్లాడుతూ ఆర్థిక వేత్తగా ఆచార్య పార్థసారధి వర్సిటీకి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. దేశంలోనే ఉత్తమ ఆర్థికవేత్తల్లో ఒకరిగా నిలిచి దేశానికి విశిష్ట సేవలు అందించారాన్నరు. ఆయని స్ఫూర్తితో విభాగ విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఆచార్య జి. నాగరాజు, ఆచార్య డి.ఆశాలత, డా.వి.వి.ఎస్.రామకృష్ణ, ఆర్.రామకృష్ణ విద్యావేత్తలు, పరిశోధకులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## కామర్స్ మేనేజ్‌మెంట్‌లో రమేష్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్మెంట్ విభాగం పరిశోధక విద్యార్ది కె.రమేష్ బాబుకు ఏయూ డాక్టరేట్ లభించింది. కామర్స్ మేనేజ్ మెంట్ విభాగ ఆచార్యులు జాలాది రవి పర్యవేక్షణలో ఫేక్టర్స్ స్ఫులెన్సింగ్ ఇన్వెస్టిమెంట్ డెసిషన్స్-ఏ స్టడీ ఆన్ ద పర్సెప్షన్స్ ఆఫ్ ఇన్వెస్టర్స్ ఇన్ ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి డిస్ట్రిక్స్, ఆంధ్రప్రదేశ్ అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుండి డాక్టరేట్ ఉత్తర్వులను రమేష్ బాబు అందు కున్నారు. విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

## సోషల్ వర్కులో విశాలక్ష్మికి ఏయూ డాక్టరేట్




**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సోషల్ వర్కు విభాగంలో పరిశోధన చేసిన ఎస్ విశాలక్ష్మికి పిహెచ్‌డి అవార్డు లభించింది.సోషల్ వర్కు విభాగం సీనియర్ ఆచార్యులు, డాక్టర్ టి.శోభాశ్రీ పర్యవేక్షణలో విశాలక్ష్మి విజయవంతంగా పరిశోధన చేసారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో విశాలక్ష్మికి పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పరిశోధకులు, ఆచార్యులు అభినందనలు తెలిపారు.

## కంప్యూటర్ సైన్స్‌లో నసీబాకు ఏయూ డాక్టరేట్




**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్‌లో పరిశోధన చేసిన బి. నసీభాకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పర్యవేక్షణలో విజయ వంతంగా నసీభా పరిశోధన చేసింది. ఈసందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంభర్‌లో నసీభాకు వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పిహెచ్‌డి అవార్డుకు సంబందించి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. అలాగే విభాగం ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

## కీర్తికి ఫార్మాసుటికల్ సైన్స్‌లో ఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మాసుటికల్ సైన్స్‌లో పరిశోధన చేసిన ఎం. కీర్తికి ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో కీర్తికి పిహెచ్‌డి అవార్డుకు సంబందించిన ప్రొసీడింగ్ అందించి వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి అభినందనలు తెలిపారు. అలాగే ఫార్మాసుటికల్ సైన్స్ ఆచార్యులు,పరిశోధకులు అభినందనలు తెలిపారు.

## రమేష్‌బాబుకు కెమిస్ట్రీలో ఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగంలో పరిశోధన చేసిన టి. రమేష్‌బాబుకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో రమేష్ బాబుకు పిహెచ్‌డి సంబందించిన ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. అలాగే కెమిస్ట్రీ విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## అనూహ్యకు కామర్స్ మేనేజ్ మెంట్‌లో ఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ం విభాగంలో పరిశోధన చేసిన డి. అనూహ్యకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో అనూహ్యకు పిహెచ్‌డి సంబందించిన ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. కామర్స్ మేనేజ్‌మెంట్ సీనియర్ ఆచార్యులు, మోహన్ వెంకటరామ్ పర్యవేక్షణలో విజయం వంతంగా పరిసోధన చేసారు. ఈసందర్భంగా ఏయూ కామర్స్ మేనేజ్ మెంట్ ఆచార్యులు. పరిశోధకులు అభినందనలు తెలిపారు.

## మాధవీలతకు ఫిజిక్స్‌లో ఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫిజిక్స్ విభాగంలో పరిశోధన చేసిన బి. మాధవి లతకు పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన ఛాంబర్ లో మాధవి లతకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. ఆచార్య కె. సమత పర్యవేక్షణలో విజయవంతంగా మాదవీ లత ఫిజిక్స్‌లో పరిశోధన చేసారు. ఈసందర్భంగా ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.



## ఫిలాషఫీలో ద్రాక్షాయణికి ఏయూ డాక్టరేట్

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫిలాషఫీ విభాగంలో పరిశోధన చేసిన ఎం. ద్రాక్షాయణికి ఏయూ డాక్టరేట్ లభించింది. ప్రాక్టికల్ అప్రోచ్ ఆఫ్ అద్వైత వేదాంతహా ఎ ఫిలషఫికల్ పర్స్పెక్టివ్ ఆఫ్ శ్రీ సత్యసాయిబాబు అనే అంశంపై విజయవంతంగా పరిశోధన చేసారు. ఆచార్య బి. రవిబాబు, డాక్టర్ సోలమన్ బెన్ని పర్యవేక్షణలో పరిశోధన చేసారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి ద్రాక్షాయణికి పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. అలాగే విభాగం పరిశోధకులు, ఆచార్యులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# వైఎస్ఆర్‌కు ఘన నివాళి



**ఏయూ న్యూస్,జూలై :** యువత ఆంధ్రవిశ్వవిద్యాలయం లో ఉన్న డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంశ్య విగ్రహానికి ఏయూ ఉద్యోగులు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ప్రభుత్వం ఉద్యోగులుకు కూడా ఆరోగ్యశ్రీ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు ఉద్యోగులు తెలియజేసారు. తండ్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలుతోపాటు మరో పది అడుగులు ముందుకు వేసి విద్యార్థులకు ఉన్నత విద్యతోపాటు ఆరోగ్య, వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఉద్యోగాలు భర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న సిఎం కు ఈసందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులు, బిసి సంఘం కార్యదర్శి రాంబాబు, లక్ష్మణరెడ్డి, బాబురావు, నానాజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెషనల్‌గా, వ్యాపారీకరణగా జర్నలిజం మారిపోయింది

## ఎన్.ఆర్ చందూర్ జగతి స్మారకోపన్యాసంలో అస్సాం యూనివర్సిటీ మాజీ వీసీ ఆచార్య కె.వి నాగరాజ్



**ఏయూ న్యూస్, జూలై :** స్వాతంత్ర్యం అనంతరం జర్నలిజం పూర్తి ప్రొఫెషన్‌గా మారిపోయిందని అస్సాం కేంద్రీయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కె.వి నాగరాజ్ అన్నారు. ఇటీవల ఏయూ జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎన్.ఆర్ చందూర్ జగతి ఎండోమెంట్ లెక్చర్‌లో ' ఇండియన్ జర్నలిజం-పంక్చర్డ్ ప్రజెంట్, ఫ్రాక్చర్డ్ ఫ్యూచర్' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య నాగరాజ్ మాట్లాడుతూ నేడు ధనవంతుల చేతుల్లోకి మీడియా వెళ్లిపోయిందన్నారు. వ్యాపారీకరణ, సెన్సేషనలిజంలు అమెరికా నుంచి వచ్చాయన్నారు. పత్రికల్లో వీటికి మెల్లగా స్థానం కలిపించినది అమెరికా మెల్లగా ఇతర దేశాలకు సైతం దీన్ని వ్యాప్తి చేసిందన్నారు. ప్రపంచీకరణ అనంతరం జాతీయవాదం నుంచి ప్రొఫెషనలిజం దిశగా జర్నలిజం నడిచిన విధానం వివరించారు. గతంలో పాత్రికేయ రంగంలో పనిచేసిన ఎం.చలపతిరావు వంటి వారు విలువలకు రూపంగా నిలుస్తారన్నారు. పాశ్యాత్య దేశాలలో పాత్రికేయులుగా, సంపాదకులుగా పనిచేసిన వారిలో అధికశాతం రచయితలేనన్నారు. వృత్తి నిబద్ధత స్తానంలోకి నేడు ఆర్థిక అవసరాలు చేరిపోయాయన్నారు. గతంలో సంపాదకునికి పూర్తి స్వేచ్ఛ, విశిష్ట అధికారులు ఉండేవని, నేడు వీరి పరిధి పూర్తిగా తగ్గిపోయిందన్నారు. నేడు ప్రకటనలు, ఆదాయాన్ని సమకూర్చడం ప్రధాన విధులుగా మారిపోయాయన్నారు. వార్తా కథనాలలో సమాచారం లోపిస్తోందన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ ఎన్.ఆర్ చందూర్ 200కిపైగా రచనలు చేశారన్నారు. అనువాదాలు, జగతి నిర్వహణ తదితర అంశాలను వివరించారు. మీడియాకు నైతికత, విలువలు ఎంతో ప్రధానమన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు , జర్నలిజం విభాగాధిపతి ఆచార్య వినయ కుమార్, విభాగ ఆచార్యులు డి.వి.ఆర్ మూర్తి, చల్లా.రామకృష్ణ, డాక్టర్ వి.విజయలక్ష్మి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతే సామాజిక మార్పుకు వారధి





**ఏయూ న్యూస్, జూలై :** యువత సామాజిక మార్పుకు సాధనంగా నిలుస్తారని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. గురువారం ఏయూ ఫార్మశీ కశాశాల సమావేశ మందిరంలో బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్(బిసిడిఈ) నిర్వహించిన 'లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం' ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమాజం పట్ల, సమాజంలో సమస్యలపట్ల యువతకు అవగాహన పెంచాలన్నారు. తద్వారా వీరు భవిష్యత్తులో సమాజ సమస్యలకు పరిష్కారాలను అణ్వేషిస్తారన్నారు. డిగ్రీ విద్యార్థులను కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులో భాగస్వాములను చేయడం ఎంతో మంచి ప్రయత్నమన్నారు. తద్వారా విద్యార్థికి, సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిసిడిఈ కార్యదర్శి, సిఈఓ ఆచార్య ఎం.ఎల్.ఎస్ దేవ కుమార్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఏపీ ముందంజలో ఉందన్నారు. సామాజిక సేవప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలల విద్యార్థులకు ప్రేరణ మిత్రగా డిగ్రీ విద్యార్థులు వ్యవహరించాలని సూచించారు. విద్యలో ప్రమాణాలు పెంచడానికి వీరు దోహదపడాల్సిన విధానం వివరించారు.

ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యాసంస్థలో రావడానికి ముందు, విద్యాభ్యాసం పూర్తిచేసిన తరువాత విద్యార్థి జ్ఞాన వృద్ధిలో స్పష్టమైన మార్పు కనిపించాల్సిన అవసరం ఉందన్నారు. యూనిసెఫ్ కన్సల్టెంట్ టి.సుదర్శన్ మాట్లాడుతూ ప్రత్యేకమైన మెటీరియల్స్, మాడ్యుల్స్‌ను తయారు చేసిన విధానం, ప్రేరణ యాప్ ఉపయోగించే విధానాలను వివరించారు. ఏయూ బిసిడిఈ సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ రాష్ట్ర యువతను సమాజంతో అనుసంధానం చేసి, వారి వ్యక్తిత్వాన్ని, అవగాహనను పెంపొందిస్తూ సమాజ అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధి ఆర్. అప్పారావు,ఏపి సమగ్ర శిక్ష స్టేట్ అకడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ కల్పన శైల, అసిస్టెంట్ ఏఎంఓ లక్ష్మి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏయూ అనుబంధ డిగ్రీ కళాశలల అధ్యాపకులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# ఏయూలో మొక్కలు నాటిన ది డీజీఫాక్ సీఈఓ



**ఏయూ న్యూస్, జూలై, :** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ క్యాంపస్, దిడిజిఫాక్ కార్యాలయం సహకారంతో క్యాంపస్‌లో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమం అభినందనీయం. విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందికి సుస్థిరత మరియు పర్యావరణ అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో ఇటువంటి ప్రయత్నాలు కీలక పాత్ర పోషిస్తాయి. చెట్లు నాటే కార్యక్రమంలో ఉద్యోగులు మరియు విద్యార్థులను భాగస్వామ్యం చేయడం ద్వారా, ఈ కార్యక్రమం పర్యావరణం పట్ల సమాజ నిశ్చితార్థం మరియు బాధ్యత యొక్క భావాన్ని పెంపొందిస్తుంది. వివిధ మొక్కలను నాటడం, ది డిజిఫ్యాక్ వ్యవస్థాపకుడు అమల్ రాజ్, క్యాంపస్‌లో గ్రీన్ కవర్‌ను పెంచడానికి మరియు జీవవైవిధ్యాన్ని పెంపొందించడానికి విభిన్న విధానాన్ని ప్రదర్శిస్తున్నారు. విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్. పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి, యొక్క క్రియాశీల ప్రమేయం మద్దతు. ఇటువంటి కార్యక్రమాలకు పరిపాలన యొక్క నిబద్ధతను నిదర్శనంగా తెలిపారు. ఈ చెట్ల పెంపకం కార్యక్రమం క్యాంపస్‌లో క్రమం తప్పకుండా చెట్లను పెంచే కార్యక్రమాలలో భాగంగా ఉందని తెలుసుకోవడం ప్రోత్సాహకరంగా ఉంది, ఇది పర్యావరణ పరిరక్షణకు నిరంతర కృషిని సూచిస్తుంది. ఈ సందర్భంగా వేప మొక్కలు ఎంపిక చేయడం గమనార్హం, ఎందుకంటే వేప చెట్లు వాటి అనేక పర్యావరణ ప్రయోజనాలు మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతకు ప్రసిద్ధి చెందాయి. వారు నీడను అందిస్తారు, గాలిని శుద్ధి చేస్తారు మరియు వివిధ ఔషధ గుణాలను కలిగి ఉంటారు, వాటిని ఏదైనా పచ్చని ప్రదేశంలో విలువైన మొక్కగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్రీడా విభాగంలో మొక్కలు నాటిన డైరెక్టర్, విభాగాధిపతి



**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆవరణలో ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మూడేళ్ల వయస్సు గల ఉసిరి, మరేడు, గోరింట, రాంఫలం మొక్కలును నాటారు. ఈసందర్భంగా డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్ మాట్లాడుతూ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సూచనలు మెరకు విభాగంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. క్యాంపస్‌లో మెడిసిన్ ప్లాంటేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలని వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి సూచించారని ఈసందర్భంగా తెలియజేసారు. వ్యాయామ విద్యా విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422